క్లుప్తంగా

అంగన్‌వాడీ భవనం ప్రారంభించిన ఎమ్మెల్యే



తిమ్మాపూర్‌లో ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

లక్సెట్టిపేట: మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన అంగన్ వాడీ భవనాన్ని ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డీఎంఎఫ్‌టీ నిధులు రూ.20లక్షలు మంజూరు కావడంతో నూతన అంగన్‌వాడీ భవనాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో డీసీఎమ్మెస్ చైర్మన్ తిప్పని లింగయ్య, మున్సిపల్ చైర్మన్ నల్మాసు కాంతయ్య, వైస్ చైర్మన్ పొడేటి శ్రీనివాస్‌గౌడ్, మండలాధ్యక్షుడు చుంచు చిన్నయ్య, సర్పంచ్ చుంచు రవి, ఎంపీటీసీ గడుసు స్వప్న నాయకులు పాల్గొన్నారు.

‘శిథిలావస్థలో ఉన్న ఇళ్లల్లో ఉండకూడదు’

మంచిర్యాలటౌన్: జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందునా, భారీ వర్షాలకు శిథిలావస్థలో ఉన్న ఇళ్లు తడిచి, ఏ సమయంలోనైనా కూలిపోయి, ప్రాణనష్టం జరిగే ప్రమాదం ఉందని, ప్రజలెవరూ శిథిలావస్థలో ఉన్న గృహాల్లో నివసించకూడదని మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భారీ వర్షాలతో పెద్ద నాళాలు, డ్రెయినేజీలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చిన్న పిల్లలు, వృద్ధులను ఎవరిని కూడా బయటకు రానివ్వకూడదని తెలిపారు. వరద నీటి ప్రభావం వల్ల ఏమైనా ఇబ్బందులు కలిగితే వెంటనే మంచిర్యాల మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం హెల్ప్‌సెంటర్ 9849907886కు వెంటనే ఫోన్ చేసి, సమాచారం అందించి, అత్యవసర సేవలను వినియోగించుకోవాలని తెలిపారు.

కంట్రోల్ రూం ఏర్పాటు

నస్పూర్: పట్టణంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజల సౌకర్యార్థం 24గంటల కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ రమేశ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బాధితులు ఎవరైనా ఉంటే ప్రభాకర్ 9949219646, రమేశ్ 9398493181 నంబర్లలో సంప్రదించాలని ఆయన సూచించారు.

టీవీయూవీ జిల్లా అధ్యక్షుడిగా అభిరాం

మంచిర్యాలఅర్బన్: తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక (టీవీయువీ) జిల్లా అధ్యక్షుడిగా మందమర్రికి చెందిన అభిరాం నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం మంచిర్యాలలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ నియామక పత్రం అందజేశారు.

గోశాలలో పూజా కార్యక్రమాలు



పూజాకార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులు

దండేపల్లి: కృష్ణాష్టమిని పురస్కరించుకుని దండేపల్లి మండలం మాదాపూర్ సమీపంలో గల శ్రీ కృష్ణ గోశాలలో మూడు రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. మొదటి రోజు కార్యక్రమాల్లో భాగంగా బుధవారం శ్రీ కృష్ణ చరితామృతాన్ని బ్రహ్మశ్రీ వేమా సుబ్రహ్మణ్యం భక్తులకు వినిపించారు. అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమాల్లో మండలంలోని వివిధ గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సీఆర్పీ ఉద్యోగుల దీక్షలు



మాట్లాడుతున్న చావ రవి

మంచిర్యాలఅర్బన్: స్థానిక ఐబీ చౌరస్తాలో సమగ్రశిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన రిలే నిరాహారదీక్షలు బుధవారం కొనసాగాయి. దీక్షల శిబిరాన్ని యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య, ప్రధాన కార్యదర్శి చావ రవి, కోశాధికారి లక్ష్మారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజావేణు, రాష్ట్ర నాయకురాలు శాంతకుమారి సందర్శించి సంఘీభావం ప్రకటించారు. సీపీఐ నాయకుడు రేగుంట చంద్రశేఖర్ దీక్షల శిబిరాన్ని సందర్శించి పోరాటాలకు పూర్తి మద్దతు ప్రకటించారు.

ఘనంగా కృష్ణాష్టమి



శ్రీకృష్ణుడి విగ్రహం చుట్టూ సంప్రదాయ నృత్యం చేస్తున్న ఉపాధ్యాయినులు, విద్యార్థినులు





శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారులు



భీమారం/బెల్లంపల్లి/మంచిర్యాలఅర్బన్/జన్నారం/కోటపల్లి/మంచిర్యాలరూరల్(హాజీపూర్)/మందమర్రిరూరల్/చెన్నూర్/భీమిని: శ్రీ కృష్ణాష్టమి వేడుకలు బుధవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. శ్రీ కృష్ణుడు, గోపికల వేషధారణతో పిల్లలను ముస్తాబు చేసి తల్లిదండ్రులు మురిసిపోయారు. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో వేడుకలు నిర్వహించారు. సంప్రదాయబద్ధంగా ఉట్టికొట్టడంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



కృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారులు



కన్నెపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో...



శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణల్లో చిన్నారులు



కోటపల్లిలో కృష్ణాష్టమి వేడుకలు



చిన్ని కృష్ణ వేషధారణలో చిన్నారి



బెల్లంపల్లి: ఉట్టి కొడుతున్న చిన్నారి



గోపిక వేషధారణలో ప్రధానోపాధ్యాయురాలు శారద

‘అన్ని పార్టీలు బీసీలకే టికెట్ కేటాయించాలి’

దండేపల్లి: రానున్న ఎన్నికల్లో మంచిర్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్‌ను అన్ని పార్టీలు బీసీలకే కేటాయించాలని, మంచిర్యాల మున్సిపల్ వైస్ చైర్మన్ గాజుల ముఖేష్‌గౌడ్ డిమాండ్ చేశారు. దండేపల్లిలో గౌడసంఘం నాయకులతో బుధవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంచిర్యాల నియోజకవర్గంలో బీసీలకు ఎలాంటి రాజకీయ ప్రాధాన్యం లేదని, ఈ సారి ఎన్నికల్లో మాత్రం బీసీలందరం ఐక్యతగా ఉండి, బీసీ అభ్యర్థిత్వాన్ని బలపరచాలని కోరారు. ఈ నెల 11న మంచిర్యాలలో ఒక్కరోజు రిలే దీక్ష చేపట్టనున్నట్లు తెలిపారు. రిలే దీక్షలో బీసీలు అధిక సంఖ్యలో పాల్గొని, బీసీల సత్తాచాటాలన్నారు.

రసాభాసగా సర్వసభ్య సమావేశం

వేమనపల్లి: ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కోలి స్వర్ణలత అధ్యక్షతన బుధవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం రసాభాసగా జరిగింది. ఎంపీటీసీ సంతోష్‌కుమార్, పీఏసీఎస్ చైర్మన్ కుబిడె వెంకటేష్‌లు మాట్లాడుతూ వంతెనల అప్రోచ్‌లు, రోడ్లు పూర్తి కాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆర్‌అండ్‌బీ ఏఈ భరత్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ముక్కిడిగూడం, జాజులపేట, సుంపుటం, కళ్లంపల్లి పాఠశాలల ఉపాధ్యాయులు విధులకు సకాలంలో హాజరు కావడం లేదని సర్పంచ్ బాపు అన్నారు. తహసీల్దార్ సదానందం, ఎంపీడీవో లక్ష్మయ్య వైఎస్ ఎంపీపీ గణపతి తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై కళాజాత

మంచిర్యాలరూరల్(హాజీపూర్): హాజీపూర్ మండలంలోని వేంపల్లి, ముల్కల్ల గ్రామ పంచాయతీల ఆవరణలో బుధవారం జిల్లా సమాచార, పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు సీజనల్ వ్యాధులపై స్థానిక ప్రజలకు అవగాహన, కళాజాత కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సీజనల్ వ్యాధులపై అవగాహనతో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

ఓటరు నమోదుకు సహకరించాలి

చెన్నూర్: ఓటరు నమోదు కార్యక్రమానికి అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి సిడం దత్తు అన్నారు. స్థానిక తహసీల్ కార్యాలయంలో బుధవారం చెన్నూర్ పట్టణంలోని రాజకీయ పార్టీల నాయకులు, బీఎల్‌వోలకు సమావేశం ఏర్పాటు చేశారు. చెన్నూర్ మండలంలో 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరినీ ఓటు నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నా రు. రాజకీయ పార్టీల నాయకులు, బూత్ లెవల్ ఏ జెంట్ల వివరాలను అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ పురుషోత్తం, ఎన్నికల డీటీ లక్ష్మీనారాయణ, బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్, సీపీఐ, టీడీపీ నాయకులు, బీఎల్‌వోలు పాల్గొన్నారు.



ధర్మారంలో ర్యాలీ తీస్తున్న విద్యార్థులు



రాజకీయ పార్టీల నాయకులు, బీఎల్‌వోలకు సమావేశం

‘ఓటుపై అవగాహనకు ర్యాలీలు’

జన్నారం: ప్రతి ఒక్కరూ ఓటును వినియోగించుకోవాలని, ఓటు హక్కు లేని వారు నమోదు చేసుకోవాలని సూచిస్తూ బుధవారం జన్నారం మండలంలోని గ్రామ పంచాయతీల్లో బీఎల్‌వోలు, ప్రభుత్వ ఉపాధ్యాయులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్ వనజారెడ్డి, ఎంఈవో విజయ్‌కుమార్, రెవెన్యూ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

10న పొలాల పండుగ మహోత్సవం

జన్నారం: నేతకాని కులస్తుల ప్రధాన పండుగ పొలాల అమవాస్య సందర్భంగా ఈ నెల 10న జన్నారం మండల కేంద్రంలోని పైడిపెల్లి ఫంక్షన్ హాల్లో మహోత్సవం నిర్వహించనున్నట్లు నేతకానీ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు తాళ్లపెల్లి రాజేశ్వర్, మండల అధ్యక్షుడు రత్నం లక్ష్మణ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో బుధవారం వారు మాట్లాడుతూ.. నేతకానీ కులస్తుల పండుగల్లో ఘనంగా జరుపుకునే పండుగ అయిన పొలాల అమావాస్యను సంఘం నుంచి ఒకే చోట నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మహోత్సవానికి ఎంపీ వెంకటేశ్ నేత, బెల్లంపల్లి ఎమ్మెల్యే చిన్నయ్య, నేతకానీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం రాజేశ్వర్ హాజరవుతున్నట్లు తెలిపారు. నేతకానీ సంఘ నాయకులు సకాలంలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో నేతకానీ సంఘ నాయకులు ప్రభుదాస్, జాడి వెంకట్, మల్లయ్య, లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాజేశ్వర్

గఢ్‌పూర్ ఉప కేంద్రాన్ని పర్యవేక్షించిన అధికారులు

మంచిర్యాలరూరల్(హాజీపూర్): హాజీపూర్ మండలం గఢ్‌పూర్‌లోని ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాన్ని బుధవారం వైద్య, ఆరోగ్యశాఖ మంచిర్యాల డివిజన్ ఉపవైద్యాధికారి కార్యాలయ అధికారులు సందర్శించారు. ఆరోగ్య ఉపకేంద్రంలో నిర్వహిస్తున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమ ప్రక్రియను పరిశీలించిన సీహెచ్‌ఓ రామ్మూర్తి, హెల్త్ ఎడ్యుకేటర్ అల్లాడి శ్రీనివాస్, సబ్ యూనిట్ అధికారి నాందేవ్‌లు వ్యాధి నిరోధక టీకాలు, ఇచ్చిన లబ్ధిదారు పిల్లల వివరాలను యూ-విన్ పోర్టల్‌లో ఎలా పొందుపరచాలో వైద్య సిబ్బందికి వివరించారు. మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ కార్యక్రమ నిర్వహణ ఉప కేంద్రంలో సాగుతున్న తీరును సమీక్షించారు. రికార్డులను పరిశీలించి ఎప్పటికప్పుడు రికార్డుల నిర్వహణ విధిగా చేపట్టాలన్నారు. కార్యక్రమంలో గఢ్‌పూర్ మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ డాక్టర్ సుధాకర్, ఏఎన్ఎం ఆదిలక్ష్మి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



గఢ్‌పూర్ ఉపకేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారులు

కాంగ్రెస్‌లో చేరికలు



కాంగ్రెస్‌లో చేరిన కార్యకర్తలు

లక్సెట్టిపేట: మండలంలోని మిట్టపల్లి, గుల్లకోట గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేంసాగర్ రావు ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో పార్టీలో చేరారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందిందన్నారు. రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. అనంతరం సుమా రు వందమంది కార్యకర్తలు పార్టీలో చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భీమయ్య, బోగ చంద్రయ్య, సంతోష్, శంకర్, రవి, ప్రశాంత్, వరప్రసాద్ పాల్గొన్నారు.

మందమర్రిరూరల్: మందమర్రి మున్సిపాలిటీ రెండో వార్డులోని పలువురు బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకుడు డాక్టర్ రాజారమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఆయన పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కదారి జీవన్, హరీష్, రాజ్‌కుమార్ ఉన్నారు.

జన్నారంలో జాన్సన్ నాయక్ పర్యటన

జన్నారం: ఖానాపూర్ అసెంబ్లీ బీఆర్ఎస్ అభ్యర్థి భుక్య జాన్సన్‌నాయక్ బుధవారం జన్నారం మండలంలోని మురిమడుగు, కలమడుగు, కొత్తపేట్ గ్రామాల్లో పర్యటించారు. ప్రభుత్వ పథకాలను వివరించారు. మురిమడుగు గ్రామంలోని కడారి ఐలయ్య, రాజన్నల తల్లి అమ్మక్క ఇటీవల మృతి చెందగా వారి ఇంటికెళ్లి పరామర్శించారు. కలమడుగు ఎంపీటీసీ స్వరూపరాణి కుమారుడికి ఇటీవల వివాహం కాగా వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం కొత్తపేటలో పర్యటించి ఇంటింటికీ ప్రభుత్వ పథకాలను వివరించారు. ఆయన వెంట జెడ్పీటీసీ చంద్రశేఖర్, వైస్ ఎంపీపీ వినయ్‌కుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజరాంరెడ్డి, కోఆప్షన్ సభ్యుడు మున్వర్‌అలీఖాన్, బీఆర్ఎస్ నాయకులు ఫజల్‌ఖాన్, జనార్దన్, రాజగౌడ్, భూమాచారి తదితరులు పాల్గొన్నారు.



మురిమడుగులో పర్యటిస్తున్న జాన్సన్ నాయక్

బతుకమ్మ ఆడి.. నిరసన తెలిపి

పాతమంచిర్యాల: సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, ఉద్యోగాలు పర్మినెంట్ చేయాలనే డిమాండ్లతో ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు బుధవారం జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తాలో బతుకమ్మ ఆడి నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దేవన బోయిన బాపు, ఎన్‌హెచ్‌ఎం ఆల్ క్యాడర్ ఉద్యోగులు పాల్గొన్నారు.



విద్యాలయం నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలి

వేమనపల్లి: ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న వేమనపల్లి మండలంలోని గొర్లపల్లి గ్రామపంచాయతీలోని వాల్మికి విద్యాలయం నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని జాతీయ మానవ హక్కుల మండలి జిల్లా అధ్యక్షుడు బాలాజీ అన్నారు. రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు బుధవారం పాఠశాలను పరిశీలించి వసతులపై ఆరా తీశారు. ఆయన వెంట నాయకులు రవి, సంతోష్, సందీప్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలను పరిశీలిస్తున్న నాయకులు

■ బొగ్గుబాయి వార్తలు

గైర్హాజరు కార్మికులకు కౌన్సెలింగ్



కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న జీఎం సంజీవరెడ్డి

నస్పూర్: శ్రీరాంపూర్ జీఎం కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం ఐకే 1ఏ గనిలో గైర్హాజరు కార్మికులకు జీఎం సంజీవ రెడ్డి కౌన్సెలింగ్ నిర్వహించారు. జీఎం మాట్లాడుతూ 2022, 2023లో గైర్హాజరైన కార్మికులు ప్రతినెలా తప్పకుండా 20 మస్టర్లు చేయాలని అన్నారు. కౌన్సెలింగ్‌కు 42 మంది ఉద్యోగులు హాజరయ్యారు. కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, సేవా అధ్యక్షురాలు రాధాకుమారి, ఇందారం ఏసీపీ పీవో శ్రీనివాస్, ఎస్ఓటూ జీఎం రఘుకుమార్, డీజీఎం పర్సనల్ అరవిందరావు, డీవైసీఎంవో రమేశ్‌బాబు, అధికారులు రాజేశ్వర్ రావు, రాజేశ్, కాంతారావు పాల్గొన్నారు.

రక్తదానానికి ముందుకు రావాలి

నస్పూర్: రక్తదానం చేయడానికి ప్రతిఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలని జీఎం సంజీవరెడ్డి పిలుపునిచ్చారు. ఆర్కే 8 డిస్పెన్సరీలో బుధవారం మెగా రక్తదాన శిబిరాన్ని జీఎం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ కోఆర్డినేటర్, బ్లడ్ డొనేషన్ క్యాంప్స్ లయన్ వి.మధుసూదన్‌రెడ్డి స్వచ్ఛందంగా బ్లడ్ డొనేషన్ చేసిన వారికి రెండేళ్ల వ్యవధితో రూ.లక్ష విలువైన ప్రమాదబీమా పాలసీ అందజేయడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో డీజీఎం (పర్సనల్) అరవింద రావు, డీవైసీఎంవో రమేశ్‌బాబు, డాక్టర్లు వేదవ్యాస్, లోక్‌నాథ్‌రెడ్డి, రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ భాస్కర్‌రెడ్డి, మెంబర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ అసోసియేషన్ కార్యవర్గం

బెల్లంపల్లి: మందమర్రి ఏరియా శాంతిఖని గనిపై బుధవారం నిర్వహించిన సమావేశంలో బీసీ అసోసియేషన్‌ను ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా పిట్టరాజు, అధ్యక్షుడిగా బి.వెంకటేశ్, కార్యదర్శిగా పి.గంగయ్య, కోశాధికారిగా కె.రమేశ్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో గని మేనేజర్ సంజయ్‌కుమార్ సిన్హా, ఉద్యోగులు శ్రీనివాస్, తిరుపతిగౌడ్, సైదులు, సాజన్ పాల్గొన్నారు.

శిక్షణ పొందిన వారికి రాతపరీక్ష

మందమర్రిరూరల్: సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో వృత్తి కోర్సుల్లో శిక్షణ పొందిన వారికి బుధవారం సీఈఆర్ క్లబ్‌లో రాత పరీక్ష నిర్వహించారు. పరీక్షకు 261 మంది మహిళలు హాజరయ్యారు. సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శ్రీనివాసరావు, సింగరేణి కోఆర్డినేటర్ శివకుమార్, ఖాదీ గ్రామోద్యోగ్ మహా విద్యాలయ్ డీవో నరేశ్ పాల్గొన్నారు.

ఈ నెల 8న రాత పరీక్షలు

నస్పూర్: శ్రీరాంపూర్ ఏరియాలో సింగరేణి సేవా సమితి ద్వారా 2022-2023 ఆర్థిక సంవత్సరంలో వృత్తి శిక్షణ పొందిన మహిళలకు ఈ నెల 8న శ్రీరాంపూర్ కాలనీలో ఉదయం 11గంటలకు నస్పూర్ కాలనీలో ఉదయం 10గంటలకు పరీక్ష నిర్వహించబడునని డీజీఎం పర్సనల్ అరవిందరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఏరియర్స్‌ని ఒకే దఫాలో చెల్లించాలి

నస్పూర్: సింగరేణి కార్మికులకు 11వ వేజ్ బోర్డు ఏరియర్స్‌ని ఒకే దఫాలో చెల్లించాలని ఐఎన్‌టీయూసీ శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షుడు జెట్టి శంకర్ రావు తెలిపారు. శ్రీరాంపూర్ ఓసీపీ పై బుధవారం గేట్ మీటింగ్ నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఓసీపీ మేనేజర్ సుధీర్‌కి సమర్పించారు. కార్యక్రమంలో కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు కలవేణ శ్యాం, నాయకులు వీలం చిన్నన్న, గరిగె స్వామి, సమ్ము రాజయ్య, జాన్సన్, వెంకటస్వామి, మహేశ్, మోహన్, తిరుపతి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సీహెచ్‌పీ పై అలాయ్ బలాయ్

నస్పూర్: శ్రీరాంపూర్ ఏరియా సీహెచ్‌పీపై టీబీజీకేఎస్ నాయకులు బుధవారం అలాయ్‌బలాయ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీహెచ్‌పీ కార్మికులు పలు సమస్యలను టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు సురేందర్‌రెడ్డికి తెలుపగా, సమస్యలను జీఎం సంజీవరెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్మికులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

‘పరిశుభ్రతతో ఆరోగ్యకర జీవనం’

బెల్లంపల్లి: వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యకర జీవనం సాగించవచ్చని బెల్లంపల్లి ప్రభుత్వాసుపత్రి ఆయుర్వేద, హోమియోపతి వైద్యులు సంజయ్, శ్రీదేవి, స్పందన అన్నారు. బెల్లంపల్లి ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో బుధవారం ఎంపీహెచ్ఏ, ఎంఎల్‌టీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. అనంతరం విద్యార్థులకు ఆయుష్ కరదీపికలను పంపిణీ చేశారు.